నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

ఆదివారం 5 నవంబర్ 2023 SUNDAY, NOVEMBER 5, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12



నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

- కదిలివచ్చిన ఊరు
- సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు
- మంగళ హారతులు ఇచ్చి.. నుదుటిన తిలకం దిద్దిన మహిళలు
- గులాబీపూల వర్షం కురిపించిన బీఆర్ఎస్ శ్రేణులు
- జనసంద్రంగా మారిన ఆలయ పరిసరాలు
- దేశ్‌కీ నేత సీఎం కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు
- హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ ప్లకార్డుల ప్రదర్శన
- గ్రామస్తులకు అభివాదం చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

# మురిసిన కోనాయిపల్లి

## ముఖ్యమంత్రి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం




కోనాయిపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

**కోనాయిపల్లి ప్రజలు మురిసిపోయారు. తమ ప్రాంత** ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామానికి రావడంతో ఆనందానికి లోనయ్యారు. నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో శనివారం పండుగ వాతావరణం ఏర్పడింది. తనకు ఎంతో ఇష్టమైన, అచ్చొచ్చిన కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రి తన్నీరు హరీశ్‌రావు, నాయకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం ఆలయంలో పూజలు చేయడానికి రావడంతో ఆ ప్రాంతమంతా జనసంద్రమైంది. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. గ్రామ మహిళలు మంగళహారతులు పట్టి.. నుదుటిన తిలకం దిద్ది.. పూలుచల్లి అభిమాన నేతకు ఘన స్వాగతం పలికి ఆత్మీయతను పంచారు. పూజల అనంతరం సీఎం కేసీఆర్ మహిళల వద్దకు వచ్చి అభివాదం చేయడంతో వారంతా సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల వద్దకు వచ్చి అభివాదం చేసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆనందానికి లోనయ్యారు. పార్టీ శ్రేణులు పోటీపడి సీఎం కేసీఆర్‌తో కరచాలనం చేయగా.. వారందరికీ సీఎం షేక్‌హ్యాండ్ ఇచ్చారు. దేశ్‌కీ నేత సీఎం కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. *– సిద్దిపేట అర్బన్ /నంగునూరు, నవంబర్ 4*



జహీరాబాద్‌లో బట్టలు ఇస్త్రీ చేస్తూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో అనేక సంక్షేమ పథకాలు
- స్థానికుడిని.. ఆదరించి గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా
- మైనార్టీలకు పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్
- జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- జహీరాబాద్ బల్దియాలో ముమ్మర ప్రచారం
- పాల్గొన్న నాయకులు

8

## 24 గంటల కరెంట్‌తో.. పరిశ్రమలకు జీవం

- పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చిన సీఎం కేసీఆర్
- 24గంటల విద్యుత్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- పారిశ్రామిక ప్రగతికి పాటుపడతాం
- బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో కోటికాంతులు
- కాంగ్రెస్ పాలనంతా అంధకారం.. అవస్థలు
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- మద్దతు తెలిపిన పారిశ్రామికవేత్తలు

8



మాట్లాడుతున్న పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి



కోనాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను గజమాలతో సత్కరించిన కార్యకర్తలు

## ఓడిపోయినా.. ప్రజల్లోనే ఉన్నా

- ఆశీర్వదించండి.. సైనికుడిలా పనిచేస్తా..
- సదాశివపేట ఎన్నికల ప్రచారంలో సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- మంగళహారతులతో మహిళల స్వాగతం
- బాణాసంచా, డప్పుచప్పుళ్లతో హోరు
- 'చింతా'కు అడుగడుగునా నీరాజనం

8

## క్రాంతికిరణ్‌ను గెలిపించుకుందాం.. అభివృద్ధిని సాధించుకుందాం

*యువతకు పిలుపునిచ్చిన జడ్పీ చైరపర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి*

*అందోల్‌లో పెద్ద ఎత్తున యువత ఆత్మీయ సమ్మేళనం*

2

భారీగా తరలివచ్చిన యువత..
గులాబీవనమైన అందోల్ -జోగిపేట

యువతలో జోష్ నింపిన కార్పొరేషన్ చైర్మన్లు క్రిశాంక్, గెల్లు శ్రీనివాస్, భిక్షపతి ప్రసంగాలు.

ఐదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశాం..
ఇంకా చేయాల్సి ఉన్నది

ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్



అందోల్ : సమావేశానికి ర్యాలీగా వస్తున్న యువకులు. చిత్రంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు